క్లుప్తంగా

క్రీడలతో మానసిక ఉల్లాసం



వాలీబాల్ పోటీలు ప్రారంభిస్తున్న దృశ్యం

అరకులోయటౌన్: మండలంలోని సుంకరమెట్ట కేంద్రంలో పంచాయతీ స్థాయి వాలీబాల్ పోటీలు శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర ముఖ్య అతిథిగా పాల్గొని పోటీలను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు.క్రీడాస్ఫూర్తితో ఆటలు ఆడాలన్నారు. పంచాయతీ పరిధిలో ఇటువంటి పోటీలు నిర్వహించడం వల్ల క్రీడాకారుల ప్రతిభను వెలికితీయవచ్చాన్నారు. పోటీలో 18 జట్లు పాల్గొన్నాయని, గెలుపొందిన వారికి ఆగస్టు 15న బహుమతులు అందజేస్తామని సర్పంచ్ జి. చిన్నబాబు చెప్పారు. నానిబాబు, క్రీడాకారులు పాల్గొడన్నారు.

గ్రామాల్లో ముమ్మరంగా ఓటర్ల సర్వే



సర్వే చేస్తున్న బీఎల్వోలు

దుంబ్రిగుడ: మండల వ్యాప్తంగా ఓటర్ల సర్వేను బూత్ స్థాయి అధికారులు ఇంటింటికి సర్వేను వేగవంతం చేస్తున్నారు. కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆదేశాల మేరకు శనివారం సొవ్వ, గసభ కితలంగి, అరకు, కొర్రా పంచాయతీల్లో ఇంటింటికి తిరిగి వారి వివరాలను సేకరిస్తు ఓటర్ల నమోదు పక్రియను వేగవంతం చేస్తున్నారు. ఈ నెల 25 తేదీలోగా సర్వేను పూర్తి చేయాలని ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేయడంతో సర్వేను వేగవంతం చేస్తున్నారు. బీఎల్‌వోలు సంజీవరావు, అచ్చమ్మ, అనంత్ రావు, మనోజ్ ,రాములమ్మ, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

మొక్కలతో పర్యావరణ పరిరక్షణ



మొండిగెడ్డలో శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎంపీపీ కుమారి, తదితరులు

గూడెంకొత్తవీధి: రింతాడలో శనివారం ఎంపీపీ బోయిన కుమారి, మండల పార్టీ అధ్యక్షులు బొబ్బిలి లక్ష్మణ్, సర్పంచ్ బి.లక్ష్మి, ఉప సర్పంచ్ సోమేష్‌కుమార్, వైస్ ఎంపీపీ దేముడు, సచివాలయ సిబ్బంది మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలన్నారు. జెర్రెల పంచాయతీ మొండిగెడ్డలో నా మట్టి– నా దేశం కార్యక్రమంలో భాగంగా శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. సర్పంచ్ నాగరాజు, వైస్ ఎంపీపీలు ఆనంద్,దేముడు, గృహసారథులు, కన్వీనర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

రామాలయానికి మైక్‌సెట్



మైక్‌సెట్ అందజేస్తున్న దృశ్యం

రంపచోడవరం: అన్నవరం దేవస్థానం ద్వారా పోక్సుపేట పంచాయతీ ఎర్రపాలెం రామాలయానికి శనివారం ఎమ్మెల్సీ అనంత ఉదయ భాస్కర్ మైక్‌సెట్‌ను అందజేశారు. అన్నవరం దేవస్థానం పాలక మండలి సభ్యురాలు కారుకోడి పూజ మాట్లాడుతూ భక్తుల సౌకర్యార్థం మైక్‌సెట్‌ను అన్నవరం దేవస్థానం ద్వారా అందజేసినట్టు తెలిపారు. ఏజెన్సీలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఎంపీపీ బందం శ్రీదేవి, జడ్పీటీసీ పండా వెంకటలక్ష్మి, వైస్ ఎంపీపీ పండా కుమారి, నాగు, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సంఘాల ధర్నా

సాక్షి, పాడేరు: తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఉపాధ్యాయ సంఘాల నేతలు పాతబస్టాండ్ వద్ద శనివారం ధర్నా చేశారు. ఆదివాసీ జేసీసీ, గిరిజన సంఘం నేతలు కూడా మద్దతునిచ్చారు. సీపీఎస్ రద్దు చేయాలని కోరారు. నాయకులు జగన్నాథరావు, వరలక్ష్మి, శాంతి కుమారి, శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటా ఓటరు సర్వే



అరకులోయలో ఓటరుకు అవగాహన కల్పిస్తున్న ఎలక్షన్ అసిస్టెంట్ ఆర్‌వో వేణుగోపాలరావు



బస్కీ గ్రామంలో ఓటు హక్కుపై అవగాహన కల్పిస్తున్న బీఎల్వో

- పకడ్బందీగా జాబితా సవరణ
- ప్రతి కుటుంబాన్ని కలుస్తున్న బీఎల్వోలు
- 21లోపు సర్వే పూర్తి చేసేందుకు చర్యలు

అరకులోయటౌన్: ఓటరు జాబితా సవరణకు ప్రభుత్వం పకడ్బందీ చర్యలు చేపట్టింది. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఇంటింటా సర్వేకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా బీఎల్‌ఓల ద్వారా క్షేత్ర స్థాయిలో పరిశీలన చేపట్టింది. శరవేగంగా కొత్త ఓటర్ల నమోదు చేయిస్తోంది. ఈ క్రమంలోనే జాబితాలో మార్పులు... చేర్పులు...తొలగింపులకు వెసులు బాటు కల్పించింది. ఈ మేరకు పక్కాగా దరఖాస్తులు స్వీకరిస్తోంది, త్వరితగతిన సర్వే పూర్తి చేయించి త్వరలోనే జాబితా ప్రకటనకు సన్నాహాలు చేస్తోంది.

ఓటరు సంక్షిప్త సవరణ

2024 ప్రోగ్రాం అరకులోయ అసెంబ్లీ నియోజకవర్గంలో శరవేగంగా కొనసాగుతోంది. ఈ మేరకు బీఎల్వోలు ఇంటింటికి వెళ్లి తప్పులు లేకుండా జాబితా తయారు చేసేందుకు వివరాలు సేకరిస్తున్నారు. ప్రధానంగా కొత్త ఓటర్ల నమోదుతో పాటు మృతి చెందిన వారిని తొలగించడం, తప్పొప్పుల సవరణకు దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. సర్వే ప్రక్రియను ఎప్పటికప్పుడు ఎలక్షన్ అసిస్టెంట్ రిటరినింగ్ అధికారులు పర్యవేక్షిస్తున్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పకడ్బందీగా సర్వే నిర్వహిస్తున్నారు.

పరిశీలన వేగవంతం

ఓటర్ల పరిశీలనను ఈ నెల 21వ తేదీ నాటికి వంద శాతం పూర్తి చేసే దిశగా అధికారులు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో ఇంటింటికి సర్వేను వేగవంతం చేశారు. బీఎల్వోలు ఉదయం నుంచి రాత్రి వరకు నిర్విరామంగా పని చేస్తున్నారు. యువ ఓటర్ల నమోదుకు ఫారం–6, మృతి చెందిన ఓటర్ల తొలగింపు, వివాహం అయిన వారికి మరో చోట ఓటు చేర్చడానికి ఫారం –7, తప్పుల సవరణ ఫారం– 8 ద్వారా జాబితాను తయారు చేస్తున్నారు.

నియోజకవర్గంలో ఓటర్ల వివరాలు

అరకులోయ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని అరకులోయ, అనంతగిరి, డుంబ్రిగుడ, హుకుంపేట, పెదబయలు, ముంచంగిపుట్టు మండలాల్లో ప్రస్తుతం మొత్తం ఓటర్లు 2 లక్షల 29 వేల 302 కాగా వీరిలో పురుషులు 1 లక్షల 11 వేల 701 మంది, మహిళా ఓటర్లు 1 లక్ష 17 వేల 594 మంది, ట్రాన్స్ జెండర్‌లు 7 మంది ఉన్నారు. మొత్తం బిఎల్‌ఓలు 303 మంది గ్రామాల్లో పనిచేస్తున్నారు. కొత్త ఓటర్లు (ఫారం 6) కోసం 559 మంది, తొలగింపుకు (ఫారం 7) 201 మంది, చేర్పులు, మార్పులకు (ఫారం 8) 509 మంది దరఖాస్తు చేసుకున్నారు.

మండలాల వారీగా పర్యవేక్షణ

అసెంబ్లీ నియోజకవర్గానికి రిటర్నింగ్ అధికారిగా పాడేరు ఐటీడీఏ పీఓ అభిషేక్‌ను నియమించారు. ఈ మేరకు రోజు సర్వే వివరాలను బీఎల్‌ఓల ద్వార సేకరిస్తున్నారు. ఓటర్ల జాబితాకు సంబంధించి పూర్తి బాధ్యతను ఈఆర్‌ఓలకే ఎన్నికల కమిషన్ అప్పగించింది. ఈ క్రమంలో ఈఆర్‌ఓలు నియోజకవర్గంలో సర్వే ప్రక్రియను ఈఏఆర్‌ఓల ద్వారా పర్యవేక్షిస్తున్నారు. పకడ్బందీగా ఓటరు జాబితా రూపొందించే క్రమంలో ఆర్‌డీఓలు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌లను ఈఆర్‌ఓలుగా నియమించారు.

అక్టోబర్ 17 నాటికి ముసాయిదా

ప్రత్యేక ఓటరు నమోదు సవరణ–2024లో భాగంగా అక్టోబర్ 17న ముసాయిదా ఓటరు జాబితాను ప్రకటించనున్నారు. నవంబర్ 30వ తుది వరకు అభ్యంతరాలను స్వీకరించనున్నారు. డిశంబరు 26వ తేది నాటికి అభ్యంతరాల పరిశీలన ప్రక్రియ పూర్తి చేయనున్నారు. అనంతరం 2024 జనవరి 5వ తేదిన తుది ఓటరు జాబితాను ప్రకటించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. ప్రధానంగా అక్టోబర్ 28, 29, నవంబర్ 18, 19 తేదిల్లో ప్రత్యేక క్యాంపెయిన్ నిర్వహించి, ఓటర్ల అభ్యంతరాలను, మార్పులను, చేర్పులపై ఫిర్యాదులు, సలహాలు స్వీకరించడానికి కసరత్తు చేస్తున్నారు. ఆయా పోలింగ్ బూత్‌ల్లోనే మొత్తం ప్రక్రియ జరిపించేందుకు సన్నద్ధమవుతున్నారు.

తప్పులు లేకుండా వివరాలు



బీఎల్వోలకు ఓటర్లు సహకరించాలి. తప్పులు లేకుండా ఓటరు జాబితా తయారు చేసేందుకు సక్రమంగా వివరాలు అందించాలి.18 ఏళ్లు నిండిన ప్రతీ ఒక్కరూ కొత్తగా ఓటరు నమోదు చేయించుకోవాలి. ఈ మేరకు బిఎల్‌ఓలను సంప్రదించాలి. మార్పులు, చేర్పులకు సైతం అవకాశం కల్పించాం. 18 ఏళ్లు నిండిన వారంతా ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలి.

– వేణుగోపాలరావు, ఎన్నికల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, అరకులోయ

ఎమ్మెల్సీగా రవిబాబు నియామకంపై హర్షం



కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

ముంచంగిపుట్టు: ఎమ్మెల్సీగా డాక్టర్ కుంభా రవిబాబు నియామకంపై స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. మండల కేంద్రంలో నాలుగు రోడ్ల కూడలి వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహం వద్ద కేక్ కట్ చేశారు. మిఠాయిలు ఒకరినొకరు తినిపించుకుంటూ సందడి చేశారు. ముఖ్యమంత్రి జగనన్న పార్టీ కోసం శ్రమించే వ్యక్తులకు ఎప్పుడు సముచితస్థానం ఇస్తారన్నారు. గిరిజనుడైన రవిబాబుకు ఎమ్మెల్సీ పదవీ ఇవ్వడం హర్షణీయమన్నారు. రానున్న ఎన్నికల్లో మరోసారి జనన్నను ముఖ్యమంత్రిని చేసి తమ అభిమానాన్ని చాటుకుంటామని పిలుపునిచ్చారు. మండల పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్, వైస్ ఎంపీపీ భాగ్యవతి, సర్పంచులు భాగ్యవతి, గంగాధర్, నీలకంఠం, ఎంపీటీసీ సుబ్బలక్ష్మి, నాయకులు జగబందు, సుభాష్, నానిబాబు, జయదేవ్, దాసు, పులిరాజు, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

జాతీయ నాయకులకు నివాళి



దూసరపాములో శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు

రాజవొమ్మంగి: దూసరిపాములో శనివారం జరిగిన నా మట్టి – నా దేశం కార్యక్రమంలో భాగంగా జాతీయ నాయకులకు నివాళులర్పించి, శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. సర్పంచ్ శివ, వైస్ సర్పంచ్ సత్యన్నారాయణ కార్యక్రమాలపై చర్చించారు.

ప్రతి గడపలోనూ సంక్షేమ వెలుగులు



దల్లాపల్లిలో ఆదివాసీలకు ప్రభుత్వ పథకాల బ్రోచర్‌ను అందజేస్తున్న పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, నాయకులు



అరకులోయ బ్యాంక్ కాలనీలో స్థానికులతో అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ, నేతలు

- 'గడప గడపకు' గిరిజనుల విశేష ఆదరణ
- ఎమ్మెల్యేలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, చెట్టి పాల్గుణ, నాగులపల్లి ధనలక్ష్మిలకు ఘన స్వాగతం

సాక్షి,పాడేరు: ప్రతి గడపలోనూ సీఎం జగన్‌మోహన్ రెడ్డి సంక్షేమ వెలుగులు నింపారని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. మండలంలోని సలుగు పంచాయతీలోని మారుమూల దల్లాపల్లి, బూరుగుచట్టు, కప్పరమజ్జి, పాడుగుపుట్టు, చిలకలగొంది, కప్పలగొంది, బడ్డిగుమ్మి, అర్లాడ, గొందూరు గ్రామాల్లో శనివారం నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా ఆయా గ్రామాల్లో 357 గడపలను ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి సందర్శించారు. ఆమెకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఇంటింటికీ వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించి, బ్రోచర్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వ పాలనలో ప్రతి పేదకుటుంబానికి పథకాలు అందాయన్నారు. గిరిజనుల సాగులో ఉన్న అటవీ భూములకు ఆర్‌వోఎఫ్‌ఆర్ పట్టాలు పంపిణీ చేసిన ఘనత వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికే దక్కిందన్నారు. మారుమూల గ్రామాలకు అన్ని ప్రాంతాలతో రోడ్డు కనెక్టివిటి లక్ష్యంగా ప్రభుత్వం, పాడేరు ఐటీడీఏలు పనిచేస్తున్నాయన్నారు. ఇప్పటికే అనేక గ్రామాలకు రోడ్లు అభివృద్ధి చెందాయన్నారు.ఈ సలుగు, దేవాపురం, అయినాడ, వంట్ల మామిడి సర్పంచ్‌లు గెమ్మెలి అప్పలకొండ, కె.పరమేశ్వరి, జే.బీ మాలమ్మ, పి.రాంబాబు, ఎంపీటీసీ సభ్యులు మీనా, నరసింహమూర్తి, సన్యాసిరావు, ఎర్రయ్యమ్మ, మార్కెట్ కమిటీ చైర్మన్ సూరిబాబు, నాయకులు బాబూరావు(పాస్టర్), కృష్ణంనాయుడు, డి.గంగరాజు.టి.గంగరాజు, రాజారావు, రాంనాయుడు, చిట్టిబాబు, అప్పారావు, గోపి, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

సుపరిపాలనలో దేశానికి ఏపీ ఆదర్శం

అరకులోయటౌన్: ప్రజలకు సుపరిపాలన అందించడంలో ఏపీ దేశంలోని అన్ని రాష్ట్రలకు ఆదర్శమని అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అన్నారు. పట్టణంలోని బ్యాంక్ కాలనీ, కొండవీధిలో శనివారం నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా ఆయా గ్రామాల్లో 320 గడపలను ఎమ్మెల్యే సందర్శించారు. గ్రామస్తులకు ఆయనతో పాటు నాయకులకు పూలమాలలు వేసి ఘనంగా స్వాగతం పలికారు. ఇంటింటికీ వెళ్లి యోగక్షేమాలు, సంక్షేమ పథకాల అమలుతీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాల్గుణ మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగనన్న పాలన అందిస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి గిరిజనుల అభ్యునతే లక్ష్యంగా సంక్షేమ పథకాలు అమల చేస్తున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి మద్దతు తెలిపి మరలా జగనన్నను ముఖ్యమంత్రి చేయాలని పిలుపునిచ్చారు. మండల పార్టీ అధ్యక్షుడు కొర్రా గాసి, వైస్ ఎంపీపీ రామన్న, ఎంపీటీసీ ఎల్.బి. భీమరాజు, కో–ఆప్షన్ సభ్యుడు రహంతుల్లా, జిల్లా పార్టీ యువజన విభాగ అధ్యక్షులు ఎల్.బి.కిరణ్, పార్టీ మండల కన్వీనర్ పట్టాసి సంపత్, టెలికం ఎడ్వైజరీ కమిటీ సభ్యుడు శెట్టి వెంకటరావు, మాజీ సర్పంచ్ గోపాల్, నాయకులు సాంభ, మల్లేష్ , సోమేష్, రాంబాబు, బుజ్జి పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

రంపచోడవరం: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అమలుచేస్తూ, సుపరిపాలన అందించడమే ప్రభుత్వ లక్ష్యమని రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంత ఉదయ భాస్కర్ (అనంతబాబు)అన్నారు.

మండలంలో రంప సచివాలయంలో రంప, చెరువుపాలెం, చీడిపాలెం గ్రామాల్లో శనివారం నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయా గ్రామాల్లో 285 గడపలను వారు సందర్శించారు.

ఇంటింటికీ వెళ్లి యోగ క్షేమాలు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామస్తులు వారికి ఘన స్వాగతం పలికారు. ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను గ్రామస్తులకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంతబాబు మాట్లాడుతూ పార్టీలకతీతంగా, పారదర్శకంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలను అమలుచేస్తూ సుపరిపాలన అందిస్తున్న జగనన్న ప్రభుత్వం దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. గ్రామాల్లో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకొని, వాటిని వెంటనే పరిష్కరించాలని సంబంధిత శాఖ అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బందం శ్రీదేవి, జెడ్పీటీసీ సభ్యురాలు పండా వెంకటలక్ష్మి, మండల పార్టీ కన్వీనర్ జల్లేపల్లి రామన్నదొర, సర్పంచులు, ఎంపీటీసీలు, సచివాలయం కన్వీనర్లు, గృహసారథులు తదితరులు పాల్గొన్నారు.



రంపలో స్థానికులకు ప్రభుత్వ సంక్షేమ పథకాల బ్రోచర్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంతబాబు

సేంద్రియ ఎరువుల తయారీపై శిక్షణ



దద్దిలికివాడలో సేంద్రియ ఎరువును తయారు చేస్తున్న సిబ్బంది

వై.రామవరం: మండలంలోని చామగడ్డ సచివాలయం పరిధిలోని దద్దిలికివాడ గ్రామంలో శనివారం ప్రకృతి వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో సేంద్రియ ఎరువులు తయారీపై రైతులకు శిక్షణ ఇచ్చారు. ఆ శాఖ సిబ్బంది ఆధ్వర్యంలో రైతులతో చీడపీడలు నివారణకు పిచికారీ ద్రావణాలను, కషాయాలను ప్రయోగాత్మకంగా తయారు చేయించారు. ఈ ద్రావణ లను అన్నిరకాల పంటలపై పిచికారీ చేస్తే, చీడపీడలు పూర్తిగా నివారణ అవ్వతాయని ఆశాఖ సిబ్బంది రైతులకు తెలియజేశారు. పిచికారీ చేసే విధానంపై అవగాహన కల్పించారు. ప్రకృతి వ్యవసాయ శాఖ సిబ్బంది జయరామప్ప, జర్త రత్నం, కె. మాణిక్యాలరెడ్డి రైతులు పాల్గొన్నారు.

గిరిజన ఉద్యోగుల ఔదార్యం



మృతుడు కఘుపతి కుటుంబానికి ఆర్థిక సహాయం అందిస్తున్న ఉద్యోగులు

ముంచంగిపుట్టు: ముంచంగిపుట్టు మండలం కర్రిముఖిపుట్టు పంచాయతీ కేంద్రంలో 35 మంది వివిధ శాఖలలో ఉద్యోగాలు చేస్తున్నారు. గ్రామంలో పేదవారికి కష్టసుఖాల్లో అండగా ఉండాలని నిర్ణయించుకున్నారు. ఉద్యోగులంతా ఒక కమిటీగా ఏర్పడ్డారు. దీంతో ప్రతినెలా జీతంలో కొంత సొమ్మును పొదుపు చేస్తూ వచ్చారు. గ్రామంలో ఎటువంటి కార్యక్రమమైనా తన వంతు చేయూతగా అందిస్తున్నారు. ఇందులో భాగంగా గత వారం గ్రామానికి చెందిన కొర్ర కఘుపతి(23) అనారోగ్యంతో మృతి చెందారు. కమిటీగా ఉద్యోగులంతా ఆ కుటుంబానికి అండగా నిలిచ్చారు.మృతుడి కుటుంబానికి శనివారం ఆర్థిక సహాయం అందించారు. కష్టాల్లో అండగ ఉంటామని పేద కుటుంబానికి భరోసాను ఇచ్చారు. వీరు తీసుకున్న నిర్ణయం పట్ల గ్రామస్తులంతా హర్షం వ్యక్తం చేస్తున్నారు. గిరిజన ఉద్యోగులు విశ్వనాథం, నరసింహమూర్తి, బోడి రాజు, సింహలక్ష్మి, దామోదరం, గ్రామస్తులు రాంప్రసాద్, గణేష్, రామ్మూర్తి, రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఫాగింగ్ తప్పనిసరి



పారిశుధ్య నిర్వహణపై సచివాలయ సిబ్బందికి సూచనలిస్తున్న ఎంపీడీవో బాపన్నదొర

అడ్డతీగల: ప్రస్తుత వాతావరణం దృష్టిలో పెట్టుకుని అన్ని గ్రామ పంచాయతీల పరిధిలోని గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణతో పాటు ఫాగింగ్ తప్పనిసరిగా చేయాలని ఎంపీడీవో కె.బాపన్నదొర అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, మహిళా పోలీసులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్‌లు, సంక్షేమ అసిస్టెంట్‌లతో శనివారం సమావేశం నిర్వహించారు. మండల కేంద్రమైన అడ్డతీగలలో కొన్ని వీధుల్లో పారిశుద్ధ్య నిర్వహణ బాగాలేదన్నారు.అన్ని వీధుల్లో సచివాలయ సిబ్బంది, గ్రామవ వలంటీర్లు పారిశుద్ధ్య నిర్వహణ పనులు చేయించాలని ఆదేశించామన్నారు. చాలా మంది ప్రైవేటు స్థలాల్లోని తుప్పలు విపరీతంగా పెరిగిపోయాయన్నారు.వాటిని తొలగించుకునేలా భూ యజమానులకు గ్రామ కార్యదర్శులు తెలియచేయాలన్నారు. ఆయా అంశాలపై అడ్డతీగలలోని వ్యాపారస్తులు, ప్రజాప్రతినిధులు, మండలస్థాయి అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నామన్నారు.

పాఠశాల భవన మరమ్మతుకు ప్రతిపాదనలు



పినరావెలి పాఠశాలను సందర్శించిన ఎంపీడీవో పూర్ణయ్య, ఎంఈవో కృష్ణమూర్తి

పెదబయలు: మండలంలోని జామిగుడ పంచాయతీ పినరావెలి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల మరమ్మతు పనుల కోసం కలెక్టర్ సుమిత్‌కుమార్‌కు ప్రతిపాదనలు అందజేయనున్నట్లు ఎంపీడీవో ఎల్. పూర్ణయ్య, ఎంఈవో కె.కృష్ణమూర్తి తెలిపారు. పినరావెలి గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల భవనం వర్షాలకు కారిపోతుందని విద్యార్థులు అవస్థలు పడుతున్నట్టు స్పందనలో కలెక్టర్ ఫిర్యాదు చేయడంతో కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆదేశాల మేరకు శనివారం వారు పరిశీలించారు. భవనం పైకప్పు కారుతుండడం, గోడలు దెబ్బతినడాన్ని గుర్తించారు. దీనిపై భవనం మరమ్మతుల కోసం అంచనా తయారు చేయాలని జామిగుడ సచివాలయం ఇంజనీరింగ్ అసిస్టెంట్‌కు ఆదేశించినట్టు ఎంపీడీవో పూర్ణయ్య చెప్పారు. అంచనాలు తయారు చేసిన తరువాత కలెక్టర్‌కు నివేదిస్తామన్నారు. అలాగే గ్రామానికి చెందిన డ్రాపౌట్ విద్యార్థికి మరలా పాఠశాలలో ప్రవేశం కల్పించినట్టు చెప్పారు. గ్రామంలో 19 కుటుంబాలున్నాయని, ప్రభుత్వ గృహాలు కల్పించాలని స్థానికులు కోరారు. దీనిపై వారు సానుకూలంగా స్పందించారు. సీఆర్పీ ఉపేంద్ర, ఉపాధ్యాయులున్నారు.

పుస్తక పఠనంతో విజ్ఞానం



పుస్తకాల ప్రదర్శనను తిలకిస్తున్న విద్యార్థులు

సాక్షి, పాడేరు: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గ్రంథాలయ పితామహుడు రంగనాథన్ జయంతిని పురస్కరించుకుని , గ్రంథాలయ దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రంగనాథన్ చిత్రపటాన్ని ప్రిన్సిపాల్ వనుము చిట్టబ్బాయి, వైస్ ప్రిన్సిపాల్ టి.ఎస్.రసూల్, అధ్యాపకులు ఆవిష్కరించారు. గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శనను ఆవిష్కరించారు. విద్యార్థులు పుస్తకాలను పరిశీలించారు. పుస్తక పఠనంతో విజ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చని ప్రిన్సిపాల్ చిట్టబ్బాయి విద్యార్థులకు అవగాహన కల్పించారు.

విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి



ఏఐఎస్‌ఎఫ్ జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు

జి.మాడుగుల: ఏఐఎస్ఎఫ్ ఆవిర్భావ దినోత్సవాన్ని శనివారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఏఐఎస్ఎఫ్ జెండాను ఫెడరేషన్ జిల్లా కన్వీనర్ కె.రాజశేఖర్ ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ 1936 ఆగస్టు 12న లక్నోలోని బెనారస్ విశ్వవిద్యాలయంలో ఏఐఎస్ఎఫ్ ఆవిర్భవించిందన్నారు. విద్యార్థి ఉద్యమాల నిర్మాణంలో ఏఐఎస్ఎఫ్ సత్తా చాటిందన్నారు. విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు. సాయి, మల్లేస్, శివాజీ, సూర్య, జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా విద్యుత్ వైర్లు



చిలకలగెడ్డ వద్ద చేతికందే ఎత్తులో విద్యుత్ వైర్లు

అనంతగిరి: మండలంలోని చిలకలగెడ్డ చెక్‌పోస్ట్ వద్ద అరకు–విశాఖ ప్రధాన రహదారిని ఆనుకుని ఉన్న పంటపొలాల మీదుగా 11 కేవీ విద్యుత్ తీగలు ప్రమాదభరితంగా మారాయి. చేతికి అందేఎత్తులో ఉండడంతో స్థానికులు భయాందోళన చెందుతున్నారు. ఎప్పుడు ఏప్రమాదం సంభవిస్తోందోనని భయపడుతున్నారు. ప్రమాదం పొంచి ఉన్నా విద్యుత్‌శాఖ అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, విద్యుత్ తీగలను సరిచేసి, ప్రమాదం జరగకుండా చర్యలు చేపట్టాలని వారు కోరుతున్నారు.

నేడు ఎమ్మెల్యే పర్యటన

రాజవొమ్మంగి: రాజవొమ్మంగి పంచాయతీలోని గ్రామాల్లో ఆదివారం మధ్యాహ్నం 2 గంటల నుంచి గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు మండల పార్టీ కన్వీనర్ రామకృష్ణ చెప్పారు. కార్యక్రమానికి రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంతబాబుహాజరవుతున్నట్టు పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు తరలిరావాలని కోరారు.